12వ పాఠం జాన్ 13-19

# యేసును గురించి సాక్ష్యమిచ్చుట

## సబ్బాతు మధ్యాహ్నము జాన్ 13

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : మత్తయి 28:18-20, 2 పేతురు 3:18, 1 పేతురు 3:8-15, హోషేయ 4:17, జెకర్యా 10.**

**కంఠతవచనం : "అలసినవానిని మాటల చేత ఊరడించు జ్ఞానము నాకు కలుగునట్లు శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు దయచేసియున్నాడు. శిష్యులు వినునట్లుగా నేను వినుటకై ఆయన ప్రతి ఉదయమున నాకు వినుబుద్ధి పుట్టించుచున్నాడు" (యెషయా 50:4).**

పాదిరి జి అనే పాదిరిగారు సబ్బాతు దినము ఉదయముననే చాలా పని గలిగియున్నారు. ఆ దినమున ఆయన చాలా పెందలకడనే నిద్ర నుంచి లేచెను. సబ్బాతు బడి పాఠమును బోధించుటకు మరియు వర్తమానమును ఇచ్చుటకు ఆయనే సిద్ధపడెను. సబ్బాతు దినము మధ్యాహ్న సమయమందు కొన్ని బైబిలు తరగతులను నిర్వహించుటకు కూడా పాస్టరు జి గారు సిద్ధపడెను. కారుతాళములను అందిపుచ్చుకొని,గృహములో నుండి వెలుపలకు పరుగెత్తికొని వెళ్లి కారులో వేగముగా వెళ్లిపోయెను.

పాదిరి జి గారు రోడ్ల మీద వాహనములు మరియు ప్రజలు అటు ఇటు తిరుగుచూ రద్దీగా వున్నను తన వాహనమును నడిపిస్తూ ముందుకు సాగిపోయాడు. శనివారం ఉదయముననే అనేక మంది ప్రజలు ఆ విధముగా రోడ్ల మీద తిరుగుటను గమనించిన పాదిరి జి గారు కొంచెము కలవరమునకు గురైనాడు. రోడ్లన్నీ రద్దీగా వుండుటచే ఆయన దేవాలయమునకు చేరుటకు ఎక్కువ సమయము పట్టునని తద్వారా ఆయన ఆల్యమైపోతున్నాననే భావముతో వున్నాడు. అయితే ఈ మనుష్యులందరు ప్రయాణమై ఎక్కడికి వెళ్లుచున్నారనే తలంపు ఆయన మదిలో చాలా స్థిరముగా నాటబడియున్నది. అదే సమయములో ఎక్కడ నుండి వచ్చిందో తెలియదు గానీ ఒక కారు చాలా వేగముగా ఆయనకు ఎదురుగా రావడమును గమనించిన పాస్టరు జి గారు తన కారు యొక్క బ్రేకులు గట్టిగా నొక్కి పట్టుకొని ఎదురుగా వచ్చిన ఆకారును నడిపే డ్రైవరుపై గట్టిగా అరుస్తూ వెళ్లిపోయాడు.

చివరికి పాదిరి జి గారు ఆయన నడుపుచున్న దేవాలయమునకు చేరుకున్నాడు. సబ్బాతు బడి పాఠమును బోధించుటకు లేచి నిలువబడి, తన తరగతిలో వున్న సభ్యుల ముఖాలను చూచెను. అప్పుడు 20 నిమిషాల క్రితము ఏ కారు డ్రైవరు మీద కోపముతో రగిలిపోయి కేకలు వేశాడో ఆ డ్రైవరు అదే సబ్బాతు బడి తరగతిలో సభ్యుడుగా ఉండుటను గుర్తించాడు. ఆ కారు డ్రైవరు తరగతి గదిలో కూర్చునియున్నాడు.

అటు తరువాత కొంత సమయము గడిచిన వెంటనే ఆ క్రైస్తవ దేవాలయమునకు చెందిన సభ్యుడు లేచి ఆ కారు డ్రైవరును పాస్టరు జి గారికి పరిచయము చేసెను. ఆ కారు డ్రైవరు ఎడ్వంటిస్టు సంఘ సభ్యుడు కాదనియు ఆయన తన కుటుంబమును దర్శించుటకు ఆ ప్రాంతమునకు వచ్చెనని చెప్పెను. వెంటనే పాస్టరు జి గారు ఎక్కడైనా ఏ సమయములోనైనా ప్రతివారితోను మర్యాదగా ప్రవర్తించవలసినఅవసరముందనే విషయాన్ని జ్ఞాపకము చేసుకున్నాడు. దేవుని యొక్క ప్రేమను పంచుకొనవలసియుందని ఆ పాదిరి గుర్తించారు. ఇతర ప్రజల జీవితాలు మీ ప్రవర్తన ద్వారా ఎటువంటి మార్పులకు గురౌతుందో మీకెన్నడు తెలియకపోవచ్చు.

జూన్ 20, సబ్బాతున ఏర్పాటు చేయబడిన పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **జూన్ 14**

## యేసు కొరకు సాక్షులు

**యేసు ఇచ్చిన ప్రాముఖ్యమైన ఆజ్ఞను గురించి మత్తయి 28:18-20లో చదువుడి. ఈ వాక్యాలలో అందరు లేక అన్ని సమయాలలో అనే పదములను యేసు ఎన్నిసార్లు ఉపయోగించెను? (పస్ అనే గ్రీకు పదము నుండి అందరు అన్ని సమయాలలో అనే మాటలు పుట్టినవి) ఏ వర్తమానాలు ఈ మాటలతో జత చేయబడినవి?**

యేసు మనకు ఈ ఆజ్ఞను ఇచ్చెను. కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. (మత్తయి 28:19) యేసును అనుసరించే కొత్త సభ్యులను సిద్ధపరచమనే బాధ్యతను దేవుడు ఎడ్వంటిస్టు సంఘమునకు అనుగ్రహించెను. మనమందరము కలిసి యేసును గూర్చిన శుభవార్తను మరియు త్రిదూత వర్తమానములను ప్రకటించవలెను. (ప్రకటన 14:6-12) త్వరలో రానైయున్న యేసు కొరకు సిద్ధపడే విధముగా ఈ వర్తమానములు ప్రజలకు ఉపయోగపడును.

ఎవరైనను యేసునందు నూతన జీవమును పొందిన యెడల అతడు లేక ఆమె ఒక సాక్షిగా పరిగణింపబడును. చాలా సందర్భాలలో అనేక మంది ప్రజలు యేసుని గూర్చి ఇతరులతో పంచుకొనడం వారి పనికాదు లేక ఆ పనిని వారు చేయలేరు అని భావిస్తూ వుంటారు. ఏదైనా ఒక వీధి చివరిలోగాని లేక ప్రజలు తిరిగే స్థలములలో గాని యేసుని గూర్చి బోధించడము అంటే నీకు నీవుగా ఏదో సమస్యను కోరితెచ్చుకొనుట వంటిదిగా నీవు భావించవచ్చును. అందుచేత యేసును గూర్చి బోధించుట గాని లేక బైబిలును అధ్యయనము చేసే తరగతులను నిర్వహించుటగాని నా పని కాదు ఎట్టి పరిస్థితులలోను నేను ఆ పనిచేయలేను లేక నాకు అటువంటి పనిచేయుట అంటే చాలా సిగ్గు అని భావించవచ్చును.

యేసును గూర్చి పంచుకొనుట అంటే నీ జీవితములో యేసు చేయుచున్న పనులను గూర్చి ఇతరులతో మాట్లాడుటయే అని అర్థము. ఆయన (యేసు) నీకేమి బోధించుచున్నాడు?

నీ అనుభవములను మరియు ఆయనను గూర్చి నీకు కలిగిన జ్ఞానమును ఇతరులతో పంచుకొనుడి. దేవుడు చాలా మంచివాడు. ఆయన మన కొరకు ఏమి చేసెనో ఆయన ఇప్పుడు ఏమి చేస్తున్నాడో అనే విషయాలను ఇతరులకు వివరించుటయే శుభవార్తను ప్రకటించుట అని అర్థము. యేసును గూర్చిన శుభవార్తను ఇతరులకు వివరించుటయే శుభవార్తను ప్రకటించుట అని అర్థము. యేసును గూర్చిన శుభవార్తను ఇతరులకు వినిపించుటకు మనము అధైర్యము చెందకూడదు. దేవుడు నిన్ను రక్షించెను. ఆయనకు నీపేరు తెలుసు. ఆయన ఇచ్చు పాపక్షమాపణ, చూపించే ప్రేమను అంగీకరించమని నిన్ను ఆహ్వానించుచున్నాడు. నీవు ఆయనకు చెందినవాడవు. ఎవరినైనా, ఎక్కడైనా దీనికి మించిన సంతోషకరమైన వార్త వేరొకటి వుంటుందా?

ఈ భూమి మీద యేసు జీవించిన దినములలో ఆయనను వెంబడించిన వారు మంచి పేరుగాంచిన విద్యా సంస్థలలో చదివినవారు కాదు అయినా అట్టి శిష్యుల నుండి మనము అనేక విషయాలు నేర్చుకొనగలము.

**నూతన నిబంధన క్రైస్తవులు యేసును గూర్చి ఎట్లు సాక్ష్యమిచ్చిరి. పేతురు యోహాను యేసును గూర్చి బోధిస్తే ప్రజలు ఏమిచేసిరి? జవాబు కొరకు అపో.కా.1:8, 4:13 చదువుడి**

పేతురు యోహాను ఎట్లా ప్రకటించిరి. మేము కన్నవాటిని, విన్నవాటిని చెప్పకయుండలేమని చెప్పిరి. (అపో.కా. 4:20) వారు యేసుతో వుండిరి. (అపో.కా. 4:13) ఇతరులకు యేసును గూర్చి చెప్పారు. దేవుని ఆత్మ వారిని ఒప్పించుటకు ధైర్యము శక్తి అనుగ్రహించెను.

**మీరు కొంత సమయం ప్రార్థనలో గడుపుడి. శుభవార్త పంచుకొనుటకు ధైర్యమునిమ్మని ప్రార్థించు. జ్ఞానమును అనుగ్రహించమని ప్రార్థించండి. (1 యెహో 4:7-11) చదువుడి.**

## సోమవారం జూన్ 15

## దేవుని ప్రేమ యందుప్రకటించుడి. 2 పేతురు 3:18

దినము వెంబడి దినము యేసు ఎందుకంత కష్టపడి పనిచేసెనని నీవు ఆశ్చయర్యపోయావా? బైబిలు ఈ విధముగా చెప్పుచున్నది. ఆయన సమూహములను చూచివారు కాపరిలేని గొర్రెలవలె విసికి చెదరియున్నందున వారి మీద కనికరపడి (మత్తయి 9:36) మనుష్యుల యెడల ఆయనకున్న ప్రేమ మరియు కనికరము యేసును ముందుకు నడిపించెను. మనుష్యులను యేసు వైపు మరియు బైబిలు సత్యము వైపు నడిపించుటకు దేవుని యొక్క ప్రేమ ప్రోత్సహించుచున్నది. (2 కొరింథీ 5:14)

జనసమూహముల మధ్య కొందరి ముఖములను చూచి వారు యేసును తెలుసుకున్నారా లేదా అని ఆశ్చర్యపోతున్నావా? అవసరములో వున్న పరిచయము లేనివారి యెడల దేవునికున్న ప్రేమను నీవు గుర్తించావా? మనలో వున్న దేవుని ప్రేమ, ఆయన యొద్దకు ప్రజలను నడిపించాలనే కోరిక మనలో పుట్టించును. ఈ బైబిలు సత్యమును గురించి యిర్మియా ఈ విధముగా చెప్పెను. (యిర్మియా 20:9 చదువుడి)

దేవుని గురించి ప్రజలకు మనము ప్రకటించినప్పుడు, దేవునిని గాని లేక బైబిలు సత్యమునుగాని అంగీకరించమని ఎవరిని బలవంతము చేయకూడదు. ఎందువలనంటే దేవుడు ప్రేమా స్వరూపి. ఆయనను ప్రేమించమని ఎవరినీ బలవంతము చేయడు. నిషేధించబడిన వృక్షము చెంతకు వెళ్లకూడదని లేక దానికి దూరముగా వుండాలని ఆయన ఆదామవ్వలకు చెప్పలేదు. (ఆది 2:16,17) జలప్రళయము నుండి ప్రజలను కాపాడుటకు దేవుడు వారిని నోవాహు నిర్మించిన ఓడలోనికి ప్రవేశించమని ప్రజలను భయపెట్టలేదు. (ఆది కాండము 7:1) ఇశ్రాయేలు ప్రజలు దేవునితో చేసిన వాగ్దానమును గైకొనమని దేవుడు వారిని బలవంతము చేయలేదు. (ద్వితీ 4:29–31) అందుచేత దేవుడే మనుష్యులను బలవంతము చేయని యెడల ఆయన వారికేమి చేసెను? దేవుడు మనుష్యుల యొక్క అవసరాలు తీర్చెను. (మత్తయి 4:23–25) ఆయనను వెంబడించమని ప్రజలను కోరెను. ఆయనను గూర్చిగాని సత్యమును గాని తప్పనిసరిగా అనుసరించమని బలవంతము చేయలేదు. అయితే మన యెడల ఆయన ప్రయత్నములు ఎన్నడు విరమించడు. (మత్తయి 23:37)

మనము యేసును గూర్చి ఇతరులతో పంచుకొనేటప్పుడుఆయన ఏమిచేసెనో అటువలెనే మనము కూడా చేయవలెను. ఎలెన్ జి వైట్ ఈ విధముగా వ్రాసెను. ఆయనను అంగీకరించమని యేసు ఎన్నడూ ఎవరినీ బలవంతము చేయలేదు. అయితే సాతాను మరియు అతని అనుచరులు, వారు చేయుచున్నట్లు చేయమని ప్రజలను బలవంతము చేయుచున్నారు. మనకు సాతాను యొక్క ఆత్మ వున్నట్లు బలమైన నిదర్శనము ఏమిటి? మన భావాలతో ఏకీభవించని ప్రజలను గాయపరచినప్పుడు (మానసికముగా) మనలో సాతాను ఆత్మ పనిచేయుచున్నదని చూపించుకొనుచున్నామని అర్థము. మనము చేసే పనిమెచ్చుకొనని వారిని మనము నాశనము చేసేటపుడు సాతాను ఆత్మను చూపిస్తున్నామని అర్థము. – ఎలెన్ జి వైట్ యుగయుగాల ఆకాంక్ష, పుట 407.

సత్యమును ద్వేషించే ప్రజలు జీవించుచున్న దినములలో జీవిస్తున్నాము. అయితే అంత మాత్రమున ప్రేమతోను, మంచి ఆలోచన విధానముతో యేసును గూర్చి ఇతరులకు ప్రకటించకుండా వుండకూడదు. ఒక్క విషయమును గుర్తుంచుకోండి. యేసును గూర్చి మనము వ్యక్తిగతముగా ఎట్లు స్పందించామో, ఎంతో శక్తివంతమైన సత్యమును అంగీకరించుటకు ఎన్నో సందర్భాలలో ఏ విధముగా ప్రవర్తించామో అనే విషయాన్ని జ్ఞాపకము చేసుకొనవలసియున్నది. (ప్రక 12:11)

**2 పేతురు 3:18 చదువుడి. దేవుని ప్రేమలోను, జ్ఞానములోను నీవు ఏ విధముగా ఎదుగుచున్నావు? నీవేమైయున్నావనే విషయములో నీ బాంధవ్యము ఎట్లు చూపించుచున్నది.**

**మంగళవారం** **జూన్ 16**

## యేసును ప్రకటించుట కొరకు సలహా (1 పేతురు 3:8-15)

మనలో ప్రతివారికి వచ్చే ప్రశ్న ఏమిటంటే నీవు ఎవరితోనైనా యేసును గురించి ప్రకటించుచున్నావా? నీవు ప్రకటించే వారిలో ఒక పోస్టుమెన్ ఉన్నాడా? లేక ఒక దుకాణములో పనిచేసే క్లర్కు ఉన్నాడా? లేక నీవు ప్రతిరోజు నడకకు వెళ్లినప్పుడు ఎవరితోనో ఒకరితో యేసును గూర్చి మాట్లాడుచున్నావా? ఈ పనిలో దేవునికి సహాయపడమని ప్రతి క్రైస్తవుని ఆయన అడుగుచున్నాడు. అలసిపోయిన వారికి ఏ విధముగా సహాయపడాలో దేవుడు నేర్పించాడు. (యెషయా 50:4) క్రైస్తవులముగా మనము ఎల్లప్పుడు కలిగియున్న విశ్వాసము మరియు నిరీక్షణను గూర్చి ప్రచారము చేయుటకు గలకారణములతో సిద్ధముగా వుండాలి. (1 పేతురు 3:15)

**1 పేతురు 3:8-15చదువుడి. ఈ వాక్యాలలో బైబిలు మనకు ఏమి బోధించుచున్నది?**

ఇతర ప్రజలకు యేసును గూర్చి పంచుకొనుటకు ఈ క్రింద కొన్ని సలహాలు ఇవ్వబడినవి.

– ఎవరో ఒకరిని గూర్చి తెలుసుకొనుము. వారితో స్నేహముగా ప్రవర్తించుటకు కొంత సమయమును ప్రత్యేకించవలెను. అతడు లేక ఆమె యెడల నీవు జాగ్రత్త తీసుకుంటున్నావని ఆమెకు లేక అతనికి తెలియపర్చుము. ఆ మనిషి యెడల నీవు చూపించుచున్న ప్రేమ మరియు ఆదరణ ఆ వ్యక్తిని దేవుని చెంతకు నడిపించుటకు దోహదపడును.

– ఆ మనిషి యొక్క హృదయముతో పరిశుద్ధాత్మ పనిచేయునట్లు ప్రార్థించుము. యేసును గురించి పంచుకొనుటకు సరియైన సమయము కొరకు ప్రార్థించుము.

– నీ సొంత అనుభవమును గూర్చి నీ విశ్వాసమును గూర్చి ఆ వ్యక్తితో మాట్లాడుటకు మార్గముల కొరకు చూడుము లేక ఆ మనిషిని గూర్చి ప్రార్థించుము. ప్రేమతో ఈ విషయాలన్నియు చేయుటకు కావలసిన ధైర్యము కొరకు దేవునిని అడుగుము.

–నీ నూతన స్నేహితుని లేక స్నేహితురాలును మీ సంఘ సభ్యులలో ఎవరితోనైనా జతకలుపుటకు మార్గములను కనుగొనుము. ఒక ప్రత్యేకమైన కార్యక్రమము ద్వారా గాని లేక ఒక చిన్నగుంపు బైబిలు అధ్యయన తరగతిలో సంబంధమును ఏర్పాటు చేయుట మంచి విధానమే.

– వారి యొక్క ప్రత్యేక అవసరములను గూర్చిగాని, లేక ఆమె లేదా అతను అడిగే ప్రశ్నలను గూర్చి దేవునికి ప్రార్థన చేయి. మన జీవితాలలో బైబిలు ఏ విధముగా మనకు ఒక నిరీక్షణను, సలహాలను మరియు మద్దతును అనుగ్రహించుచున్నదో నీ స్నేహితునికి చూపించు. ముందుగా నీవు ఒక బైబిలు వాగ్దానమును అతనితో లేక ఆమెతో పంచుకొనవలెను.

లేక ఆ స్నేహితుడు లేక ఆ స్నేహితురాలు అనే ప్రశ్నకు జవాబిచ్చుటకు ప్రయత్నించు. నీ జవాబు లేక బైబిలు వాగ్దానము లేక వచనము వారిలో లోతైన మారు మనస్సు కలిగే విధముగా పనిచేయవచ్చును. ఇటువంటి విషయాలు జరిగేటట్లు దేవునికి ప్రార్థించు.

– మీ స్నేహితుడు లేక స్నేహితురాలు ఇక మీతో కలిసి బైబిలు చదివే అవకాశము కలుగవచ్చును. తరువాత ఆమె లేక అతడు సంఘములో బాప్తిస్మము పొందే అవకాశము కలుగవచ్చును. ఈ పనులు చేయమని ఆ వ్యక్తిని మీరు బలవంతము చేయవద్దు. అదే సమయములో నీతో బైబిలు పాఠములను చదువుటకు ఆహ్వానించే విషయములో ఆలస్యము చేయకుండా చూచుకొనవలెను. ఆ వ్యక్తి సిద్ధముగా వున్నట్లయితే బాప్తిస్మమునకు ఆహ్వానించవచ్చును.

– మనము ఎవరమైయున్నాము అనే విషయము మన ప్రవర్తన ధృవీకరించవలెను. ఇతర ప్రజల యెడల చూపించే ప్రేమ, ఆదరణను బట్టి మంచి విధానములో జీవించే అవకాశమును ఇతరులకు కలుగునట్లు, నీ జీవితము ద్వారా వారికి చూపించు. మన హృదయములను దేవుని ప్రేమతో నింపబడినపుడు యేసు యొద్దకు ఇతర మనుష్యులను తీసుకురావలెననెడి ఆశ మనలో కలుగును.

**బుధవారం** **జూన్ 17**

## సంచారియైన ఒక బిడ్డ (హోషేయ 4:17)

దేవుడైన యెహోవాను తిరస్కరించిన ఒక బిడ్డ ఉన్న యెడల ఆ బిడ్డ యొక్క తల్లిదండ్రులు ఎంత వేదనకు గురౌతారో చెప్పనలవికాదు. తల్లిదండ్రులు వారికి అనుగ్రహించబడిన బిడ్డలను ఆధ్యాత్మికముగా బలమైన వారినిగా వారి గృహములలో పెంచుదురు. అయితే కొంతమంది బిడ్డలు దేవుడైన యెహోవాతో ఉండవలసిన బాంధవ్యమును కొనసాగించుటకు ఇష్టపడరు.

**హోషేయ గ్రంథము ప్రకారము ఎఫ్రాయిము దేవునిచేత ఎన్నిక చేయబడిన ఉత్తర ఇశ్రాయేలు రాజ్యములో ఒక చిహ్నముగా ఎంచబడెను. ఎఫ్రాయీము దేవునిని విడిచిపెట్టి దూరముగా వెళ్లిపోయెను. ఎఫ్రాయీము యొక్క పాపములను గూర్చి హోషేయ 4:17 మరియు హోషేయ 7 మనకు ఏమి చెప్పుచున్నవి?**

దేవుడైన యెహోవాతో తనకున్న బాంధవ్యమును ఎఫ్రాయీము తిరస్కరించుట వలన రాహేలు తన పిల్లలను గూర్చి ఏడ్చుచున్నదని బైబిలు మనకు వివరించుచున్నది. (యిర్మియా 31:15) గుర్తుంచుకోండి. ఆదికాండము గ్రంథములో రాహేలును ఒక పద చిత్రముగా యిర్మియా ఉపయోగించి, దేవునిని తిరస్కరించుట వలన ఆయన బిడ్డలను వారి దేశము నుండి అన్యదేశములోనికి కొనిపోబడినందున దేవునికి విధేయులైన ప్రజలు ఏ విధముగా విచారించారో అనే విషయాన్ని వివరించారు. దేవుడైన యెహోవా రాహేలును ఏడవక

ఊరుకొనుము అని చెప్పెను. యెహోవా ఈ ఆజ్ఞ ఇచ్చుచున్నాడు ఏడువక ఊరకొనుము. కన్నీళ్లు విడుచుట మానుము. నీ క్రియసఫలమై జనులు శత్రువుని దేశములో నుండి తిరిగి వచ్చెదరు. ఇదే యెహోవా వాక్కు. రాబోవు కాలమునందు నీకు మేలు కలుగును అను నమ్మికయున్నది. నీ పిల్లలు తిరిగి తమ స్వదేశమునకు వచ్చెదరు. ఇదే యెహోవా వాక్కు. (యిర్మీయా 31:16,17)

**రాహేలును ఏడువక ఊరుకొనుము అని దేవుడు చెప్పుచున్నాడు. ఆమె నిరీక్షణ కలిగియుండమని ఆయన చెప్పుచున్నాడు. యిర్మీయా 31 ఇంకా మనకేమి చెప్పుచున్నది? 18, 19 వచనములు చూడుడి.**

ఎఫ్రాయీముకు ఒక ఆదరణ మరియు నిరీక్షణ ఉన్నదని బైబిలు మనకు బోధించుచున్నది. అందుచేత మన పిల్లలకు కూడా నిరీక్షణ వున్నది. దేవుడు విడిచిపెట్టడు. దేవుని ప్రజలు పాపము చేసినప్పుడు ఆయన వారిని పదే పదే శిక్షించి మందలించును. అంతమాత్రముచేత వారిని దేవుడు ప్రేమించుట మానడు. ఆయన యొక్క ప్రేమ వర్తమానము మరియు పాపక్షమాపణ కొనసాగుతూనే వుంటుంది. (యిర్మీయా 31:20 చదువుడి)

మనము ప్రేమించిన ప్రజలు దేవుడైన యెహోవాను తిరస్కరించినప్పుడు మనకు బాధ కలుగును. తప్పిపోయిన తన బిడ్డలను దేవుడు ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకుంటాడు. ఆయనను వారు వెంబడించకపోయినను దేవుడు నిరంతరము వారి క్షేమమునే కోరుకుంటాడు. వారిని సంరక్షించుతూ వుంటాడు. చెదరిపోయిన తన బిడ్డలు ఆయన చెంతకు తిరిగి రావాలని, వారిని క్షమించాలని కోరుకుంటాడు.

**ఎఫ్రాయీము దేవునిని వెంబడించుట మానివేసినపుడు రాహేలు ఏడ్చినది, ఆమె అనుభవించిన బాధ మరియు శ్రమలలో దేవుడామెకు నిరీక్షణ కలుగజేసెను. దేవునితో వారికున్న బాంధవ్యమును విడిచి ప్రజల విషయములో దేవుడు రాహేలుకిచ్చిన వర్తమానము ద్వారా ఎట్టి ఆదరణను పొందగలరు? దేవుని మాటల ద్వారా మీరు ఏ విధంగా ఆదరణ పొందగలరు?**

## గురువారం — జూన్ 18

## వారిని వెనుకకు తీసుకొనిరమ్ము (జెకర్యా 10)

కొన్ని సమయాలలో దేవునితో మనకున్న బంధుత్వము విషయములో బలహీనముగా ఉండవచ్చును. కొన్ని సమయములలో దేవుని యెడల మనము నులివెచ్చని స్థితిని కనుపర్చవచ్చును. లేక మన హృదయములో ఎల్లప్పుడు దేవునికి విధేయతను చూపించలేకపోవచ్చును. ఏ విషయము మిమ్ములను తిరిగి దేవుని బాంధవ్యములో నివసించుటకు సహాయపడెను?

**దేవుని గూర్చి ఎంతో సుందరమైన వర్తమానములను జెకర్యా 10 మనతో పంచుకొనుచున్నది. దేవుని చెంతకు తన ప్రజలను తిరిగి ఏ విధంగా చేర్చుకొనునో అదే విషయాన్ని ఈ వర్తమానములు మాట్లాడుచున్నవి.కొంత సమయమును తీసుకొని ఈ అధ్యాయమును చదువుడి. దానిలో మీరు కనుగొన్న వర్తమానములు ఏమిటి?**

దేవుడైన యెహోవాను అనుసరించి జీవించుట మానుకున్న మన ప్రియులతో ఏ విధముగా మాట్లాడగలము? ఎక్కడ తప్పు జరిగిందని మీరు ఆశ్చర్యపడవచ్చు. ఇప్పుడు వారితో ఏ విధంగా మాట్లాడాలి అని మీరు భావించవచ్చును. ఇప్పుడు వారు చేయుచున్న కొన్ని బలహీనమైన నిర్ణయాలను బట్టి మీరు వారి విషయములో నిస్సహాయతను కనుపర్చవచ్చును. ఈ ఆలోచనలు చాలా శక్తివంతముగా ఉండవచ్చును. మన ప్రియులను గురించి అవి మన భావములను మార్చివేయవచ్చును. అందుచేత మన మాటలు ప్రవర్తన దేవుని ప్రేమతో నింపబడవలెను. దేవునితో సహవాసమును గడుపుట వలన ఆ ప్రేమను పొందగలము.

మీ ప్రవర్తన యేసుకు సంబంధించి మీ వృత్తాంతము, తప్పిపోయిన మీ ప్రియులను గూర్చి మీరు చేసే ప్రార్థనల వలన వారి జీవితములు మేలుకరముగా మార్పు చెందవచ్చును. (లూకా 22:31,32 మరియు యోహాను 21:15-17 చదువుడి) పేతురు కొరకు యేసు చేసిన ప్రార్థనలు అతని భవిష్యత్తు విషయమై ఏ విధమైనటువంటి మార్పులు కలిగెను. విచారకరమైన మీ భావములను దేవునికి సమర్పించు. మీలో కలిగే కోపము మరియు నిందారోపణలన్నియు దేవునికి అప్పగించు. ఆయన మాత్రమే ఇవ్వగలిగే ప్రేమను మీరు దేవునికిచ్చిన వాటి స్థానములో అనుగ్రహించమని దేవునిని అడుగుము. మిమ్ములను క్షమించమని దేవునికి ప్రార్థించుము. ఆయన యొక్క పరిశుద్ధమైన విధేయతతో కూడిన జీవితమును మీకు అనుగ్రహించమని వేడుకొనుడి. మీకు వస్త్రమువలె నిలిచి యుండునట్లు విధేయత జీవితమును అనుగ్రహించమని ప్రార్థించుడి. ఆ విధముగా జరిగినప్పుడు యేసుకు మీరు ప్రేమ జీవితము కలిగిన మాదిరిగా ఉండగలరు. యేసు ఎన్నడు స్వార్థమును కలిగి యుండలేదు. గుర్తుంచుకోండి. స్వార్థములేని జీవితము చాలా శక్తివంతముగా ఉంటుంది. యేసును గూర్చిన శుభవార్తకు ప్రేమించే మరియు ప్రేమించబడే క్రైస్తవుడే నిర్ధారణ. - ఎలెన్ జి వైట్, స్వస్థత సువార్త పరిచర్య, పుట 470.

మాదిరికరమైన పరిశుద్ధ క్రైస్తవ జీవితము కలిగిన మన జీవితము ఇతరులకు యేసును చూపించును. పరిశుద్ధ జీవితమును జీవించినప్పుడు ఇతరులు మనలను చూచి అటువంటి జీవిత విధానము దేవుని యొద్ద నుండి మాత్రమే వచ్చును. గనుక తప్పిపోయిన ప్రజలు కూడా దేవుని వైపు తిరుగుదురు. ఆ ప్రజలు శాంతి, ప్రేమ మరియు నిరీక్షణను మనలో చూచెదరు. ఏ మానవుడు శాంతిని గూర్చి పరిపూర్ణముగా అర్థము చేసుకొనలేడు.

ప్రేమ దేవుని యొద్ద నుండి మాత్రమే వచ్చును. గనుక ఆప్రేమ మనుష్యులను ఎన్నడూ విడిచి పెట్టదు. మన యెడల దేవునికున్న ప్రేమ,తప్పిపోయిన వారి మీద కూడా నిలిచియుండును. ప్రతి దినము ఈ ప్రేమను మనము దేవుని యొద్ద నుండి పొందుకొనగలము. అంతట మన చుట్టూ వున్న ప్రజలకు ఆ ప్రేమను అందించగలము.

**ఎఫెసి 3:17-19 ఏమి చేయమని మనలను ప్రోత్సహించుచున్నది?**

**శుక్రవారం** **జూన్ 19**

## అదనపు అధ్యయనం

దేవుని కొరకు నీకు నిజమైన ప్రేమ ఉండాలని నీవు కోరుచున్నావా? అయితే నీవు ముందుగా యేసునందు మీ సహోదరుడు లేక సహోదరుని ప్రేమించవలెను. మీ యొక్క ప్రేమ స్వార్థము లేని ఒక హృదయము నుండి రావలసియున్నది. అటువంటి ఆత్మను మనము ఏ విధముగా సంపాదించుకొనగలము? మన సొంత శక్తితో ఇతరులను ప్రేమించుటకు మనము ప్రయత్నించవచ్చును. అయితే అది ఆ విధముగా పనిచేయదు. మన హృదయములలో యేసు యొక్క ప్రేమను మనము కలిగియుండవలెను. మనము యేసు నందు జీవించినప్పుడు ఇతర ప్రజల యెడల మన హృదయములలో ప్రేమ నిండుకొనియుండును. – ఎలెన్ జి వైట్ క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు పుట 384.

మీకు ఒక బలమైన ఆధ్యాత్మిక జీవితము కావాలని కోరుచున్నారా? అది నిజమైతే ప్రభువు కొరకు పనిచేయుడి. యేసు కొరకు మనుష్యులను సంపాదించుడి. – ఎలెన్ జి వైట్, సువార్త సేవ, పుట 356.

పాపము చేయకుండుటకు నీకు ఆధ్యాత్మిక బలము కావలెనా? అట్లయితే నీ పూర్ణ హృదయముతోను, శక్తితోను దేవునిని సేవించుడి. – ఎలెన్ జి వైట్, అపోస్తలుల కార్యములు, పుట 105.

మనుష్యులు రక్షణ పొందుట నీవు చూచినప్పుడు కలుగు సంతోషమును నీకు కలగాలని కోరుచున్నావా? యేసు ఎవరి కొరకైతే సిలువ మీద మరణించెనో ఆ యేసుతో నీవు పనిచేసి వారిని రక్షించుటకు ఆయనకు సహాయము చేయి. – ఎలైన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 142.

యేసుతో కలిసి పనిచేయుట ద్వారా నీవు పొందే సహవాసమును తిరస్కరించకు. ఆ పని మనకు ప్రత్యేకమైన తర్ఫీదు వంటిది. ఈ తర్ఫీదు మనము యేసుతో శాశ్వత కాలము జీవించుటకు మనకు సహాయము చేయును. – ఎలైన్ జి వైట్, విద్య, పుట 204.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ఇతర ప్రజలతో యేసును పంచుకొనుటకు ఎందువలన ప్రేమ అంత ప్రాముఖ్యమైనది?

2. యేసు కొరకు ప్రజలను సంపాదించుటకు వ్యక్తిగతమైన మరియు ఆరోగ్యకరమైన బాంధవ్యము దేవునితో కలిగి యుండవలెను. నీ వ్యక్తిగత అనుభవము ద్వారా ఈ భావము యదార్థమైనదని ఎట్లు చూపించగలవు?

3. ఇతర ప్రజలతో దేవుని గూర్చి పంచుకొనుటకు ఆయనకు సంబంధించిన ఏ ప్రాథమిక అవగాహన అవసరమైయున్నది?

4. యేసును నమ్మినటువంటి వారికి బైబిలు పఠనములు ఇవ్వాలని నీవు కోరుచున్న యెడల ఎక్కడ ప్రారంభించాలి? ముందుగా ఏది చాలా ప్రాముఖ్యము? బైబిలు సత్యమని నిరూపించుట లేక యేసును ముందుగా తెలుసుకొనుటకు ఆహ్వానించుట ఏది ముఖ్యము?

5. రక్షింపబడితిరి అనే సెవెంతుడే ఎడ్వంటిస్టు కీర్తనల పుస్తకము నెంబరు 338ని పాడుడి లేక ఆ కీర్తనలోని మాటలను చదువుడి. ఈ కీర్తనలోని మాటలను గురించి ధ్యానించుడి.

   నీవు ఏ విధంగా జీవిస్తున్నావు? ఆ కీర్తన యొక్క వర్తమానము ఇతరులకు ఏ విధముగా నీవు పంచుకొనుచున్నావు?

❈✶❈